ఒక వ్యక్తిని
శక్తిగా మార్చే
ఆమె మహిళ కాదు
ఒక మహిమ!

పెద్ద కథ

# సుజలాం సుఫలాం

అకునూరి మురళీకృష్ణ

ఏ నేలమీద తల్లులు పసిపిల్లలకి దేశభక్తిని ఉగ్గుపాలతో రంగరించి పడతారో... ఏ దేశంలో ప్రతి స్త్రీ తన సోదరుడు వీరజవానై వుండాలని కలలు కంటుందో... ఏ గడ్డమీద పడతి కంట తడి పెట్టకుండా భర్త నుదుట వీరతిలకం దిద్దుతుందో... ఆ దేశం... నా దేశం... భారతదేశం!

► ◆ ◄

"స్ఫూర్తి వెడ్స్ శేఖర్"

పూలతో అమర్చిన ఆ బోర్డు రంగురంగుల నియాన్ లైట్ల వెలుగులో మిలమిలా మెరిసిపోతోంది.

పెళ్లిళ్లు స్వర్గంలో జరుగుతాయంటారు. కానీ అక్కడ జరుగుతున్న వేడుకని చూస్తుంటే ఆ పెళ్లి జరపడానికి స్వర్గమే దిగివచ్చినట్లు అనిపిస్తుంది.

ఆవరణలో వున్న చెట్లమీదా, ఆ భవనం కాంపౌండ్‌వాల్ మీదా అమర్చిన చిన్న చిన్న విద్యుద్దీపాలు మెరుస్తున్న నక్షత్రాల్లా వున్నాయ్. "సుస్వాగతం" అన్న బోర్డు వేలాడగట్టిన ఎంట్రన్స్ స్వర్గలోకపు ముఖద్వారంలా వుంది. ఖరీదైన పట్టు చీరల్లో విలాసంగా తిరుగుతున్న అమ్మాయిలు అప్సరసల్లా వున్నారు.

ఢిల్లీలోని ఒక అధునాతనమైన ఫంక్షన్ పాలెస్‌లో జరుగుతున్న ఆ పెళ్లి రిటైర్డ్ కల్నల్ సుదర్శనరావుగారి అమ్మాయిది. వాళ్లింట్లో ఆఖరి పెళ్లీ, ఆయన రిటైర్ అయ్యాక జరుగుతున్న మొదటి పెళ్లీ అదే కావడంతో తమ హోదాకి తగినట్లుగా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి తానే చూసుకుంటూ ఎంతో ఘనంగా జరిపిస్తున్నాడు. ఆయనకం



టే ఆనందంగా హడావిడిగా తిరుగుతోంది ఆయన భార్య స్వరాజ్యలక్ష్మి.

నిజానికి ఆ పెళ్లి సుదర్శనరావుగారి కూతురు స్ఫూర్తిది అనడంకన్నా స్వరాజ్యలక్ష్మిగారి అమ్మాయి స్ఫూర్తిది అనడం సబబుగా వుంటుంది. ఎందుకంటే, న్యాయంగా సుదర్శనరావుగారికి కూతురు స్ఫూర్తిమీద ఏ అధికారమూ లేదు. పుట్టకముందే తమకి

పుట్టబోయే పిల్లల్నిద్దరినీ చెరొకరూ పంచేసు కున్నారు సుదర్శనరావు దంపతులు! అదో చిత్రమైన కథ!

వాళ్ల పెద్ద కొడుకు సుభాష్ తండ్రికి చెందేటట్టూ, కూతురు స్ఫూర్తి స్వరాజ్యల క్ష్మికి చెందేటట్టూ మొదటిరాత్రే వాళ్లిద్దరి మధ్యా ఒప్పందం కుదిరిపోయింది.

అసలు దానికంతటికీ కారణం స్వరాజ్యల క్ష్మి.

స్వరాజ్యలక్ష్మి తండ్రి గొప్ప దేశభక్తుడు. చిన్నతనంలోనే స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చేక అందరు స్వాతంత్ర్యయోధుల్లా ఆయన రాజకీయాల్లో చేరలేదు. సైన్యంలో చేరాడు!

స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరంలో పుట్టిందని కూతురికి ఆ పేరు పెట్టుకున్నాడు. దేశంమీద అభిమానంతోనే కూతుర్ని ఆర్మీలోపనిచేసే సుదర్శనరావుకిచ్చి చేశాడు.

మిలట్రీలో వున్న తండ్రితో దేశాలు తిరిగి తిరిగి విసిగిపోయిన స్వరాజ్యలక్ష్మికి పెళ్లయ్యాక కూడా మళ్లీ అదే జీవితం అంటే భయం పట్టుకుంది. అయినా వివాహం చేసుకోక తప్పింది కాదు.

''మన పిల్లల్ని మాత్రం చచ్చినా మిలట్రీవైపు రానిచ్చేది లేదు'' అని చెప్పేసిందామె మొదటి రాత్రే భర్తతో.

ఆమె మాటలకి బాధపడ్డాడు సుదర్శనరావు. తనకి పుట్టే బిడ్డలకి దేశసేవకు అంకితం చేయాలని, దేశమంతా గర్వించేలా వాళ్లని తీర్చిదిద్దాలని తన ఆశయం...

''ఈ మిలట్రీవాళ్లతో రాజస్థాన్‌లూ, హిమాచల్‌ప్రదేశ్‌లూ తిరిగి తిరిగి నేను విసిగిపోయానుబాబూ... నా పిల్లలు మాత్రం అలా అవస్థలు పడడానికి వీల్లేదు'' అంది ఆమె. అదికాదు లక్ష్మీ కన్నతల్లి రుణం అన్నం పెట్టే దేశం రుణం ఏం చేసినా తీర్చుకోలేం'' అంటూ చెప్పబోయాడాయన. మీకున్నట్టే నాకూ ఆశయాలూ ఆశలూ వుంటాయి. వాటిని గుర్తించరేం?'' అన్నదామె. అదీ నిజమేననిపించిందతనికి. చివరికి ఇద్దరూ బాగా ఆలోచించుకుని ఒక నిర్ణయానికొచ్చారు. ఇద్దరు పిల్లల్ని కనేటట్టూ, మొదటి బిడ్డమీద సర్వాధికారాలూ సుదర్శనరావుకి చెందేటట్టూ రెండో బిడ్డమీద అధికారం అంతా స్వరాజ్యలక్ష్మి తీసుకునేటట్టూ నిర్ణయించుకున్నారు. ఆ నిర్ణయాన్ని ఇంకెవ్వరికీ తెలియనివ్వకుండా తమ మధ్యే గోప్యంగా వుంచుకున్నారు.

స్వరాజ్యలక్ష్మికి నెలలు నిండి మొదటి బిడ్డ పుట్టాడు.

పుట్టినది మగ పిల్లాడు అయినందుకు పరమానందం చెందాడు సుదర్శనరావు. 'సుభాష్' అని పేరు పెట్టుకున్నాడు. సుభాష్ ఎంబీబిఎస్ చదివి ఆర్మీలో డాక్టర్‌గా ఉద్యోగంలో చేరాడు.

స్వరాజ్యలక్ష్మికి రెండో కాన్పు ఆడపిల్ల పుట్టింది. ఆ పాపని చూసి స్వరాజ్యలక్ష్మి పొంగిపోయింది. తన అభిరుచికి తగ్గట్టుగా 'స్ఫూర్తి' అని పేరు పెట్టుకుని అల్లారుముద్దుగా పెంచింది. మిలట్రీ వాతావరణానికి దూరంగా హైదరాబాద్‌లో తన స్నేహితురాలి ఇంటిలో వుంచి, హోమ్‌సైన్స్ చదివించి

ంది.

అంతా అనుకున్నది అనుకున్నట్టు జరిగితే జీవితం అది కానేకాదు...

స్ఫూర్తికి తండ్రి అన్నా, అతని ఆర్మీ కార్యకలాపాలన్నా ఎంతో ఆసక్తి. ఇష్టం. సెలవలకి ఇంటికి వచ్చినప్పుడు ఒక్క నిమిషంకూడా తండ్రిని వదిలిపెట్టేదికాదు.

తండ్రితో పాటు జీప్‌లో ఎన్నో మైళ్ల దూరంలో వున్న మిలట్రీ క్యాంప్‌లని చూసివచ్చేది. పిక్నిక్‌ల్లో వాళ్లకి స్వయంగా తన చేత్తో ఆంధ్రా పిండివంటలు వండి రుచిచూపించేది. పగలనకా రాత్రనకా సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులని పనిగట్టుకుని వెళ్లి పలకరించి వచ్చేది.

పెళ్లి కావల్సిన పిల్ల అలా తండ్రివెంట ఇష్టమొచ్చిన చోటుకల్లా తిరగడం స్వరాజ్యలక్ష్మికి నచ్చేదికాదు. ఉడుక్కుంటున్న తల్లిని చూసి నవ్వుకునేవాళ్లు తండ్రీ కూతుళ్లు.

చివరికి ఆమె భయపడినంతా జరిగింది.

శేఖర్ ఆర్మీలో లెఫ్ట్‌నెంట్. తరచూ సుదర్శనరావుగారింటికి వస్తూ వుంటాడు. సెలవుల్లో ఇంటికొచ్చిన స్ఫూర్తిని చూశాడు. ఆమెని ఇష్టపడి పెళ్లిచేసుకుంటానన్నాడు.

దానికి 'ససేమిరా' అంది స్వరాజ్యలక్ష్మి.

తను ఇన్నాళ్లూ అల్లారుముద్దుగా స్ఫూర్తిని పెంచుకున్నది ఓ మిలట్రీవాడికి కట్టబెట్టడానికి కాదు — అని తెగేసి చెప్పేసింది.

కానీ ఆమె పంతం ఆ విషయంలో నెగ్గలేదు — దానికి కారణం స్ఫూర్తి.

స్ఫూర్తికూడా అతన్నే చేసుకుంటానని పట్టుపట్టడంతో ఆ పెళ్లికి ఒప్పుకోకతప్పింది కాదు స్వరాజ్యలక్ష్మికి. అదే కోరి ఇష్టపడి చేసుకుంటోందికదా అని సరిపెట్టుకుంది.

పెళ్లికొడుకెలాగూ ఢిల్లీవాడే... కనీసం పెళ్లయినా కోనసీమలోని తమ తాతగారి ఇంట్లో చేయించమని అడిగింది స్వరాజ్యలక్ష్మి.

## ఒంటి కాలి 5వేల కి.మీ నడక

కెనడా యువకుడు టెర్రీఫాక్స్ ఒంటికాలిపై 5వేల కి.మీ నడిచి, 20 కోట్ల రూపాయల ధనాన్ని సేకరించి క్యాన్సర్ వ్యాధి నివారణార్థం ఔషధ పరిశోధనకు కెనడా ప్రభుత్వానికి సమర్పించాడు. క్యాన్సర్ వ్యాధికి ఫాక్స్ బలైపోయాడు.

— పచ్చిగోళ్ళ సుధ



అల్లుడిగారికి సెలవులేదు. అంతదూరం వచ్చే టైం లేదు అన్నారు మగపెళ్లివారు.

భార్య కోరినట్లు ఆమె అభిరుచికి తగ్గట్టుగా పెళ్లి జరిపించాలని, కోనసీమనుంచి అరటిచెట్లు తెప్పించి మండపానికి కట్టించారు. కొబ్బరాకులతో పందిరి వేయించారు. ఇంక మల్లెలూ, మంచిగంధాలూ ఢిల్లీలో కొదవా? రంగరంగ వైభవంగా జరుగుతోంది పెళ్లి.

శేఖర్ పుట్టిందీ పెరిగిందీ అంతా ఢిల్లీలోనే. వాళ్లది ఆధునిక కుటుంబం. ఈ తతంగం అంతా కొత్తగా వింతగా వుంది అతనికి.

జీలకర్రా బెల్లం... తలంబ్రాలూ... మాంగల్యధారణ... ఆ తంతూ, ఏదో పవిత్రనాదం అంతర్లీనంగా ధ్వనిస్తున్న మంత్రాలు వింటుంటే థ్రిల్లింగా వుందతనికి.

ఇదంతా ఒకెత్తయితే... పెళ్లికూతురి అలంకరణలో విద్యుల్లతలా పెరిగిపోతున్న స్ఫూర్తి మరొక ఎత్తు!

ఆమెలో అంత అందం వుందని అతనికా క్షణందాకా తెలియలేదు.

''కన్యాం కనక వస్త్ర సంపన్నాం...''

మంత్రాలు అర్థం కాకపోయినా ఆ రోజునుంచీ ఆ అద్భుతమైన అందం తన స్వంతం అన్న భావం మాత్రం అర్థమై అతని ఛాతీ గర్వంతో పొంగింది.

''కంగ్రాచ్యులేషన్స్ బ్రదర్... బంగారంలాంటి పిల్లని బంగారంతో సహా కొట్టేశావ్'' మంత్రాల అర్థం తెల్పుకుని వెనుకనుంచి కామెంట్ చేస్తున్న ఫ్రెండ్స్ మాటలు చెవిన బడడంలేదు అతనికి.

''మాంగల్యం తంతునానేనా... మమజీవన హేతునాం... కంఠే ...''

పురోహితుడు మంత్రాలు చదువుతుంటే స్ఫూర్తి మెళ్లో ఒక్కో ముడీ వెయ్యసాగాడు.

▶ ◆ ◀

సరిగ్గా అదే సమయానికి... భారతదేశపు ఆర్మీ చీఫ్ ఆఫీస్‌లో ముళ్లు బిగుసుకుంటున్నాయి!

ఎన్నాళ్లనుంచో రగులుతున్న అంతర్యుద్ధం తుదిరూపం దాల్చబోతోందన్న విశ్వసనీయ వర్గాలద్వారా అందిన వార్త!

రానున్న భయంకర యుద్ధం...

''రాబోయే యుద్ధంలో అమెరికా పాకిస్తాన్ని సపోర్ట్ చేస్తుందా?''—

''ఇక ఏయే దేశాలు పాకిస్తాన్‌కి సాయం చేస్తాయి?

అన్నీ ప్రశ్నలే!

ఏ దేశాలు ఆ దేశాన్ని సపోర్ట్ చేసినా మన దేశాన్ని ఎలా రక్షించుకోవాలన్న విషయంమీద చర్చ జరుగుతోంది అక్కడ.

సెలవుమీద వెళ్లిన ఆఫీసర్స్ అందరికీ టెలిగ్రామ్స్ వెళ్లాయి.

మర్నాడు ఉదయమే రిటైర్డ్ కల్నల్ సుదర్శనరావుగారికి ప్రత్యేకంగా సమాచారం వెళ్లింది. ఆయన హడావిడిగా బయలుదేరి వచ్చారు. అందరి ముఖాల్లోనూ ఆందోళన.

యుద్ధం అంటూ వస్తే అది ప్రపంచ యుద్ధమే అవుతుంది. ఇంతకుముందు ప్రపంచ యుద్ధాలు జరిగినప్పుడు పరిస్థితులు వేరు. ఇప్పుడు పరిస్థితులు వేరు!

ప్రపంచ దేశాలన్నీ టెక్నికల్‌గా బాగా

ఇంప్రూవ్ అయ్యాయి. అయినా తప్పదు. దేశాన్ని రక్షించుకోవడానికి పోరాడాలి. సైన్యాన్ని సమాయత్తం చేయాలి!

ఆయన ఇక్కడ యుద్ధ వ్యూహం తయారుచేయడంలో నిమగ్నమై వుంటే... అక్కడ ఆయన కూతురి శోభనానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి!

► ◆ ◄

అది అంతకుముందురోజు పెళ్లి జరిగిన ఇల్లులా లేదు.

ఆ గదిలో కూర్చున్నవాళ్లు ఒకరు తండ్రి, మరొకరు కొడుకు, ఇంకొకరు అల్లుడూ అని చెబితేకానీ ఎవరికీ తెలియదు.

ఆ ముగ్గురితోపాటు మరికొంతమంది ఉన్నతాధికారులుకూడా కూర్చుని చర్చ జరుపుతున్నారు.

బంధుత్వాన్నీ, రక్తసంబంధాన్ని మర్చిపోయి సమస్యకి మనుష్యుల్లా స్పందిస్తూ మాట్లాడుకుంటున్నారు.


దేశ సమస్యే కుటుంబ సమస్యగా చర్చిస్తున్నారు.

యుద్ధం వార్త తెలిసి... ఈ యుద్ధంలో పాకిస్తాన్ గెల్చి ఇండియాని ఆక్రమించుకుంటే ఎవరు ప్రైమ్మినిస్టర్ అవుతారు? వాళ్లని ఏవిధంగా మంచి చేసుకుని తమ అధికారం నిలుపుకోగలం అని అప్పటికే ఏ రాజకీయ నాయకుడి ఇంట్లోనో చర్చ జరుగుతూ వుండొచ్చు.

కానీ, నిజమైన దేశభక్తి అంటే ఏమిటో... ఆ ఇంటిని చూస్తేనే తెలుస్తుంది. దేశాన్ని పరాయి దేశస్తులు ఆక్రమించుకుంటుంటే... శరీరంలోని చివరి రక్తపు బిందువునికూడా అర్పించి దేశాన్నెలా కాపాడుకోగలమా అని ఆలోచించడం!

దేశాన్ని నడిపించేది నాయకుడు కాదు... సైనికుడే అనిపిస్తుంది వాళ్లని చూస్తే.

''శేఖర్ నువ్వెప్పుడు బయల్దేరుతున్నావు



?'' అడిగారు సుదర్శనరావుగారు.

"మూడు రోజుల టైం వుంది సర్" చెప్పాడు శేఖర్.

"ఓకే... బీ ప్రిపేర్ ఫర్‌దట్"

ఆ చెప్పడం మామగారు కొత్త అల్లుడికి చెబుతున్నట్టు లేదు. అధికారి సబార్డినేట్‌తో చెబుతున్నట్టుంది. చర్చ ముగించి అందరూ లేచారు.

"సర్..." నెమ్మదిగా పిలిచాడు శేఖర్.

ఏమిటన్నట్టు చూశారు సుదర్శనరావుగారు.

"యుద్ధం విషయం స్ఫూర్తికి అప్పుడే తెలియనివ్వకండి" అభ్యర్థనగా అన్నాడు.

సుదర్శనరావుగారి కనుబొమ్మలు ముడి పడ్డాయి.

"ప్లీజ్ సర్... ముందే చెప్పి అనవసరంగా ఆమె మూడ్ పాడుచేయడం ఎందుకు? నేను వెళ్లేరోజువరకూ... కనీసం ఈ మూడు రోజులూ..." చెప్పలేక చెప్పలేక చెప్పాడు శేఖర్.

క్షణకాలం సుదర్శనరావుగారి కళ్లల్లో ఆర్తి కదలాడింది.

"సరే" అన్నాడాయన శేఖర్ భుజం తట్టి.

సుదర్శనరావుగారి ఆఫీస్‌రూంలో ఈ డిస్కషన్ జరుగుతున్న సమయానికి బెడ్ రూమ్‌లో ఆయన భార్య స్వరాజ్యలక్ష్మి కూడా కూతురితో తీవ్రంగా చర్చిస్తోంది...

మొదటిరాత్రి గదిలోకెళ్లేప్పుడు ఆమె ఏ చీర కట్టుకోవాలా అని!

► ◆ ◄

నీలిరంగు బెడ్‌షీట్ పరచిన ఆ రౌండ్ బెడ్ ఆకాశంలా వుంది.

దుప్పటిమీద చల్లిన మల్లెలు ఆకాశంలో నక్షత్రాల్లా వున్నాయ్.

ఆ చుక్కల మధ్య చందమామలా తెల్లని చీరలో స్ఫూర్తి... తెల్ల చీర ఆమె బంగారు రంగు శరీరంమీద మరింత అందాన్ని సంతరించుకుంటుంటే... ఆ కాంట్రాస్ట్‌కి ముగ్ధుడై చూస్తూ నిలబడిపోయాడు శేఖర్ దూరంనుంచే.

అతని చేతిలో బంతిలా చుట్టబడిన మల్లెచెండు వుంది. అది పట్టుకుని రెప్ప వెయ్యకుండా ఆమెనే చూస్తున్నాడు అతను.

"ఏమిటలా చూస్తున్నారు?" అనుమానంగా అడిగిందామె.

అతనుమాత్రం ఉచ్ఛ్వాస నిశ్వాసలతో ఎగిసిపడుతున్న ఆమె గుండెలనే చూస్తున్నాడు.

"పందెం ఓడిపోతానేమోనని భయం వేస్తోందా?" అంది.

"ఛ... నాకసలా భయంలేనే లేదు" అన్నాడు శేఖర్ సర్దుకుంటూ.

"మరింకేం? అయితే విసరండి మహాశయా మీ మన్మథ బాణాన్ని గురిచూసి. నేను ముందే చెప్పాను మీ బాణం ఏమాత్రం గురితప్పినా నేను మాత్రం మాట తప్పను! మన కార్యక్రమం రేపటికి వాయిదా పడుతుంది"

"నా బాణం గురితప్పే ప్రశ్న లేదు" స్థిరంగా, పౌరుషంగా అన్నాడు.

"మరింకా ఏమిటి ఆలోచిస్తున్నారు?"

"నీ శరీరంలో నేను షూట్ చేయదల్చుకున్న పార్ట్ సరిగ్గా కనపడ్డంలేదు. చీర కొంచెం కిందికి దించితే"

అతని మాటలకి ఆమె ముఖం ఎర్రబడింది. "ఏయ్... ఏమిటి అంటున్నారు?" అంది కోపంగా.

అతను షర్దుకుని "అదే... అదే... నీ జఘనభాగం నాకు సరిగ్గా కనబడ్డం లేదు. చీర తీస్తే..." అన్నాడు. మనసులో "ఇదెక్కడి పందెంరా బాబూ అనవసరంగా ఒప్పుకున్నానే" అనుకుంటూ.

ఆమె నవ్వుకుని సర్దుకుని పడుకుంటూ "అయినా కళ్లు మూసుకుని కొట్టడానికి కనపడ్డం ఎందుకూ?" అంది.

"రేంజ్‌లో వున్నావో లేదో ముందర చూసుకోవద్దా?" అన్నాడతను నవ్వుతూ.

ఆమె మళ్లీ కోపంతో ముఖం ఎర్రచేసుకోబోయి అతడన్న దాంట్లో రెండో అర్థమేమీ లేదని తెల్సుకుని ఆగిపోయింది.

అతడు తదేకంగా చూస్తున్నాడు సన్నటి.

ఆరోగ్యవంతమైన ఆమె నడుముని...

వెళ్తున్నది శోభనం గదిలోకేకదా అన్న ధైర్యంతో కొంచెం కిందికి జార్చి కట్టిందేమో చీర... బంగారు రంగు ఇసుక తిన్నెలు పల్లంలోకి పరచుకున్నట్లుగా ఆమె ఉదరం.

చీర కుచ్చిళ్లకి కొంచెం పైన శృంగార సామ్రాజ్యానికి కేంద్ర బిందువులా ఆమె నాభి. ఆమె మంచంమీద కదిలినప్పుడల్లా స్పిరిట్ లెవల్‌లోని 'ఎయిర్ బబుల్'లా కదుల్తూ స్పష్టంగా కనిపిస్తోంది.

ఆరడుగుల దూరంనుంచి కళ్లు మూసుకుని ఆమె కొట్టమన్నచోట కొట్టడం పెద్ద పందెమేమీ కాదు. కానీ ఆమెనలా చూడడం బావుంది. అందుకే తాత్సారం చేస్తున్నాడు.

ఉఛ్వాస నిశ్వాసాలకి ఊగుతున్న ఆమె ఉదరాన్ని, కదుల్తున్న నాభినీ గుర్తుతెచ్చుకుంటూ మత్స్యయంత్రాన్ని కొట్టబోయే అర్జు

## దొంగలు

"మా ఇంట్లో ఇక ధస్తే దొంగలుపడరు"

"ఏం?"

"మొన్నటి దొంగల సర్వం దోచుకపోయారుగా..."

— బి.వి.యస్. బాబు(తెనాలి)



నుడిలా కళ్ళు మూసుకున్నాడు.

మనసులోనే మూడు అంకెలు లెక్కబెట్టుకుని మనో నేత్రంతో ఆమె నాభిని చూస్తూ గురిచూసి మల్లెచెండు విసిరాడు.

వెనువెంటనే చప్పున కళ్ళు తెరిచి చూశాడు... అతడు అంతకు ముందెప్పుడూ అంతటి ఉద్వేగాన్ని అనుభవించలేదు.

ఆమె పొట్టమీద... సరిగ్గా నాభిని మూసేస్తూ పాలసముద్రంమీద పూలపడవలా తేలుతున్న మల్లె చెండుని చూసి హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు.

"యూహూ..." అనరిచాడతను. సంతోషం పట్టలేక.

"కళ్ళు తెరిచారా? మళ్ళీ మీరు నేను చూడలేదంటారని అలాగే కదలకుండా పడుకున్నాను" అందామె.

"చూశాన్లేవోయ్" అన్నాడతను గర్వంగా ఆమె బుగ్గమీద చిటికేస్తూ.

"అయితే అర్థమయిందిగా అబ్బాయిగారు పందెంలో ఓడిపోయారు" అందామె లేచి సర్దుకుని కూర్చుంటూ.

"వ్వాట్?" అన్నాడు శేఖర్ ఆశ్చర్యంగా.

"అవును మీరు ఓడిపోయారు"

"ఎలమా? నేను గురిచూసి సరిగ్గానే కొట్టానుగా?"

"అసలు మన పందెం ఏమిటీ? మీరు ఆరు అడుగుల దూరంనుంచి కళ్ళు మూసుకుని నా జఘనభాగమ్మీద కొట్టాలని అవునా?"

"అవును... నేను కొట్టానుకదా?" అన్నాడతను అయోమయంగా.

"మీరు కొట్టిందెక్కడ?"

"నీ జఘనం... అదే అయ్ మీన్ నాభిమీద..."

"ఆమె గలగలా నవ్వేసింది.

"మహాశయా జఘనం అంటే నాభికాదు. నడుము. మీ పరిజ్ఞానం అలా వుంది...' ' అందామె నవ్వుతూనే .

"ఇది చాలా అన్యాయం" అన్నాడతను చిన్న పిల్లాడిలా మారాం చేస్తూ.

"ఏది అన్యాయం? ఏ చిన్న తెలుగు నవల చదివినా ఆమాత్రం తెలుస్తుంది. అయినా మీకు అదికూడా తెలియకపోవడం నా తప్పుకాదుకదా?"

"పోనీ ఇంకో పందెం పెట్టు... ఈసారి ఇంగ్లీష్‌లో చెప్పాలి" అన్నాడు.

"ఊహూ... పందెం అన్నాక పందెమే! మళ్ళీ రేపటిదాకా ఆగాల్సిందే" అన్నదామె.

"నావల్లకాదు" అన్నాడు అసహనంగా.

"తప్పదు" అందామె అతని జుట్టులోకి వేళ్ళు జొనిపి నుదుటిమీద ముద్దు పెట్టుకుంటూ.

అతనింకెలా చెప్పాలో అర్థంకావడంలేదు.

సరిగ్గా గంటతర్వాత ... తన గుండెలమీద చెయ్యేసి ఆదమర్చి నిద్రిస్తున్న ఆమెని చూస్తూ అనుకున్నాడు అతను.

"అయిపోయింది స్ఫూర్తీ... జీవితంలో మనకి మిగిలిన మూడు విలువైన రాత్రుల్లోనూ ఒకరాత్రి గడిచిపోయింది. ఇంక మనం పంచుకోవడానికి మిగిలినవి రెండే రాత్రులు. ఆ విషయం తెలిస్తే నువ్విలా ప్రవర్తించవేమో?"

అతనికి హఠాత్తుగా ఆమెని లేపి యుద్ధం విషయం చెప్పేద్దామా అనిపించింది.

కానీ దానివల్ల ప్రయోజనం ఏమిటి? విషయం చెప్పేస్తే మిగిలిన రెండు రాత్రులూ తనకి మొదటి రాత్రుల్లా కాక చివరి రాత్రుల్లా విషాదంగా తెల్లవారుతాయి.

ఆలోచనలని కంట్రోలు చేస్తూ నిద్రించడానికి ప్రయత్నించాడు శేఖర్.

▶ ◆ ◀

"ఏమయింది సర్? ఏమిటలా వున్నారు?" సుదర్శనరావుగార్ని చూస్తూనే ఆయనలోని మార్పుని పసిగట్టి అడిగాడు శేఖర్.

"లేదు శేఖర్... ఇంక లాభంలేదు... ఆ బాస్టర్డ్స్ ఎంతకైనా తెగించినట్టున్నార్ర... యుద్ధం తప్పేట్టులేదు...." అన్నారాయన ఆందోళనగా.


సర్వీసులో వుండగా రెండు యుద్ధాలని చవిచూసిన వ్యక్తి ఆయన. అంతటి అనుభవశాలే అంత ఆందోళనగా వున్నారంటే రాబోయే యుద్ధం ఎంత భయంకరంగా వుంటుందో ఊహించుకోవచ్చు!

"ఏదేమైనా దేశాన్ని వాళ్ల చేతుల్లో చిక్కనిచ్చేది లేదు. జరిగే నష్టం జరగక మానదు. మనం ప్రాణాలని అర్పించైనా సరే దేశాన్ని కాపాడుకోవాల్సిన తరుణం వచ్చింది"

ఆయన మాటలు వింటుంటే ఎంతటి వాళ్లకైనా ఇన్‌స్పిరేషన్ వస్తుంది. అందుకే ఆయనంటే ఆర్మీ సర్వీసెస్‌లో అందరికీ అంత గౌరవం! ఆ వయస్సులో కూడా ఆయనలో ఆ పట్టుదల చూస్తే ఆశ్చర్యమేస్తుంది ఎవరికైనా.

"ఇంకో రెండు రోజుల్లో విషయం బయటకు తెలుస్తుంది. ప్రజలు భయాందోళనలతో తల్లడిల్లిపోతారు. జన జీవితం స్తంభించిపోతుంది. అలా జరక్కుండా ప్రజలకి ధైర్యం చెప్పాలి. ప్రసార సాధనాలన్నింటినీ ప్రభుత్వం కంట్రోల్‌లోకి తీసుకోవాలి... ఇంకా చాలా పనులున్నాయ్.. బైదిబై శేఖర్... నేను రేపు ఉదయం బయల్దేరి శ్రీనగర్ వెళ్తున్నాను. నువ్వు వెళ్లేలోగా

## బ్లేడులు స్వాహా



ఆస్ట్రేలియాకు చెందిన లియోన్ సాంప్‌సన్ అను బల ప్రదర్శకుడు 8 సంవత్సరాల కాలంలో 12,500 రేజరు బ్లేడులను తిన్నాడు. అంతేగాక 302 ఎలక్ట్రికల్ బల్బులను స్వాహాచేశాడు.

— — పచ్చిగోళ్ళ సుధ

రాలేకపోవచ్చు. విష్యూ ఆల్ ది బెస్ట్! ప్రాణాలైనా పణంగా పెట్టి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతాయుతమైన స్థానంలో మనమున్నాం. ఆ విషయం మాత్రం మర్చిపోకు..."

మావగారిగా అల్లుడికి చెప్పాల్సిన జాగ్రత్తలకన్నా సైనికుడిగా అతనికి ధైర్యాన్ని నూరిపోయాల్సిన మాటలే ముఖ్యంగా తోస్తున్నాయాయనకి.

అవునుమరి...

తనకున్న కూతురికన్నా... తనని కన్న దేశం గొప్పదని భావించే వ్యక్తి ఆయన.

అప్రయత్నంగా అటెన్షన్‌లోకొచ్చి సెల్యూట్ చేశాడు శేఖర్.

▶ ◆ ◀

గులాబీరంగు చీరలో గదిలోకి అడుగుపెట్టిన స్ఫూర్తి... అప్పుడే విచ్చిన గులాబీపువ్వులాగే వుంది. అదేం చిత్రమో... ఆమె ఏ రంగు చీర కడితే ఆ రంగూ ఆమె వంటికి అతుక్కుని మెరుస్తున్నట్టుగా వుంటుంది.

ఆమె శరీరచ్ఛాయని అంచనా వేయడం కష్టం.

హంసగమనంలా అడుగులో అడుగు వేసుకుంటూ వస్తున్న ఆమె వంకే కన్నార్పకుండా చూడసాగాడు శేఖర్.

అతని దగ్గరగా వచ్చి పాలగ్లాసు టీపాయ్ మదె పెడుతూ అడిగిందామె.

"ఏమిటలా చూస్తున్నారు?" అని.

వంగినప్పుడు క్షణకాలం ఆమె నడుమ్మీద మెరిసి మాయమైన ముడుతని తల్చుకుంటూ చెప్పాడుశేఖర్ నీ 36–24–36 ని మాస్తున్నాను"

"నాది 36–24–36 అని అంత కచ్చితంగా ఎలాచెప్పగలరు?" అడిగిందామె.

"ఇది మాత్రం కచ్చితంగా చెప్పగలను. అంత అద్భుతమైన కొలతలు ఎవరికోగాని రావు" అన్నాడామె నడుం చుట్టూ చేతులు పోనిస్తే.

"పొగిడితే బుట్టలో పడిపోతాననుకుంటున్నారా?"

"పొగడ్తకాదు — నా తెలివితేటలమీద నమ్మకం. కాలేజ్ రోజుల్లో వెర్నియర్ కాలిపర్స్ ఎక్స్‌పరిమెంట్ చేయకుండానే గోళీ కొలతెంతో చెప్పేవాడ్ని" అన్నాడు శేఖర్ గొప్పగా.

"అయితే పందెమా?" అందామె.

శేఖర్ భయంగా చూశాడామెవంక.

"లేదు... లేదు." అన్నాడు శేఖర్.

తన భయం పందెం గురించి కాదు. సమయం గురించని ఆమెకెలా చెప్పాలి?

"ఏమిటో చెప్పు" అన్నాడు మనసులోని నిరాశని పైకి కనబడనీయకుండా.

"నన్ను నగ్నంగా చూస్తూనే... నా కొలతెంతో కచ్చితంగా చెప్పాలి..."

"ఇదేదో బానే వున్నట్టుందే" అనుకున్నాడు శేఖర్ మనసులో.

"ఓకే" అన్నాడు ఉత్సాహంగా.

"మరి క్లాజ్ ఏమిటో అడగరేం?"

"ఏమిటి?"

"చిన్నటిదే"

"అది మాత్రం వద్దు" అన్నాడు శేఖర్ భయంగా.

"అబ్బాయిగారి ఆత్రం నాకు తెల్సు. ముందే అనుకున్నాను ఒప్పుకోరని. అలాగ

యితే పందెం కాయలేనని చెప్పెయ్యండి'' అందామె కవ్విస్తున్నట్లుగా.

మరో సందర్భంలో అయితే ఇంతలా అల్లరి చేసే భార్య దొరికినందుకు సంతోషిం చేవాడేమో? కానీ ప్రస్తుత పరిస్థితి...

ఆలోచనలని పక్కకి నెట్టేస్తూ అన్నిటినీ మర్చిపోయి అన్నాడు.

''పందెం వెనక్కి తగ్గే ప్రశ్న లేదు. కానీ చిన్న సవరణ...''

''ఏమిటది?''

''కేవలం చూసి కాదు... తాకి....'' అన్నాడు భయపడుతూనే.

ఆమె ఏ కళనుందో ఒప్పుకుంది.

''థాంక్ గాడ్'' అనుకున్నాడు ఆనందం గా.

''వ్రతంచెడ్డా ఫలితం దక్కుతుంది అన్న సామెతని ఇంగ్లీషులో అనుకున్నాడతను మనసులో. ఆమె వంటిమీద దుస్తులను ఎప్పుడు తీసేస్తుందా అని ఎదురుచూడసాగా డు.

ఆమె నెమ్మదిగా నడుస్తూ గోడ దగ్గరికి వెళ్లి లైట్ ఆఫ్ చేసేసింది.


హఠాత్తుగా ఆమె లైటార్పెయ్యడంతో ''అయ్యో ఏమిటీ లైటార్పేశావు?'' అన్నా డు నిరాశగా.

''మీ వెర్నియర్ కాలిపర్స్ బుర్రకి ఆమాత్రం తట్టలేదా? తాకినప్పుడు ఇంక చూడడం దేనికి?'' అన్నదామె.

సరిగ్గా రెండు నిమిషాల తర్వాత అడుగు ల చప్పుడుని బట్టి ఆమె దగ్గరగా వస్తోందని గ్రహించాడతను.

అతని గుండె ఒక్క క్షణంఆగి మళ్లీ కొట్టుకోసాగింది. ఆమె ఎలా వుందో చూడా లన్న కోరిక బలంగా కలిగిందతనికి. ఆమె దగ్గరై... ఆ శరీరంమండి వస్తున్న సుగంధ పరిమళం అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

అతనికి గాజులున్న ఆమెచేతులు తగిలా యి మొదట.



అతని చేతులు పాలరాతిలాంటి ఆమె శరీరంమీద నెమ్మదిగా పైకి వెళ్లాయి.

ఒళ్లు జల్లుమందొక్క క్షణం అతనికి.

ఆమె శరీరం చల్లబడిందో... తన శరీరం వేడెక్కిందో అర్థంకాలేదు.

ఏ మగాడికీ ఎదురవ్వదేమో అంత అద్భుతమైన అనుభవం!

ఆత్రంగా ఆమె గుండెల మధ్య తలదాచుకున్నాడు.

అక్కడ అతనికి ఊపిరాడడంలేదు. అయినా హాయిగా వుంది.

"ఏయ్ ... ఏం చేస్తున్నారు?" అందామె ఇంగారుగా.

"హిమాలయాల మధ్య తపస్సు చేసుకుంటున్నాను" అన్నాడతను మైమరపుగా.

"మన పందెం సంగతి మరచిపోయారా?"

"గుర్తుంది. తాకడం అంటే... చేత్తోనే అని నియమం లేదుగా?" అతడి నాలుక ఆమె వక్షోజాల మధ్య చీలికను చెక్ చేస్తోంది.

"మీకిచ్చిన సమయం అయిపోతోంది. మీరు జవాబు చెప్పాలి"

"గెలుపు నాదే... సందేహం లేదు. ఇంత అద్భుతంగా వుందంటే ఇది కచ్చితంగా తర్టీ సిక్సే" అన్నాడతను.

"కాదు..." అన్నది ఆమె.

"మరి?" ఆశ్చర్యంగా అడిగాడతను.

"తర్టీ సెవన్!"

సంభ్రమంనుండి తేరుకోవడానికి అతనికి అర నిమిషం పట్టింది.

అది ఆనందమో ఉద్వేగమో లేక తను ఓడిపోయాడన్న బాధో... తేల్చుకోలేకపోయాడతను. ఆమె మాత్రం ఆ టైంలో చురుగ్గా కదిలింది.

సరిగ్గా రెండు నిమిషాలకే మళ్లీ గదిలో లైటు వెలిగింది.

"ఈ రాత్రికి ఇక..." జాలిగా ముఖం పెట్టి అడుగుతున్న అతన్ని చూసి నవ్వుతూ చెప్పిందామె అతని బుగ్గమీద ముద్దిచ్చి.

"నస్తు పడుకోక తప్పదు. అయినా ఎందుకంత తొందర? ముందు ముందు మనకింకా ఎన్నోరోజులున్నాయ్ గా? స్లో అండ్ స్టడీ విన్స్‌ది రేస్..." అదామె అల్లరిగా.

"నీకు తెలియదు స్ఫూర్తీ... నా బాధ!" అనుకున్నాడతను ఆవేదనగా.

► ◆ ◄

"ఈ రాత్రి ఇంక పందేలూ పోటీలూ అంటే ఒప్పుకునేది లేదు!" ముందే చెప్పేశాడు శేఖర్ మర్నాడు రాత్రి ఆమె గదిలోకి రాగానే.

"పందెమేమీ లేదుగానీ చిన్న కోరిక" అంది స్ఫూర్తి.

"కోరికా? కోరిక తీర్చడానికేగా నేనూ వున్నది చెప్పు?"

"ఛీ. కోరికంటే ఆ కోరిక కాదండీ!"

"మరింకేమిటి?"

"ముందు తీరుస్తానని మాటివ్వండి చెబుతాను"

శేఖర్‌కి ఆమె అల్లరి చూస్తూంటే ఒక ప్రక్క ముచ్చట వేస్తున్నా మరో పక్క సమయం మించిపోతోందని బాధగా వుంది.

"తీరుస్తాను చెప్పు" అన్నాడు "మళ్లీ

దేనిలో ఇరుక్కుంటున్నానా'' అని మనసులో భయపడుతూనే.

''మీచేత నా చిత్రం గీయించుకోవాలని కోరికగా వుందండీ''

''ఇప్పుడా?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''భర్త మంచి ఆర్టిస్ట్ అయినప్పుడు ఏ భార్యకి ఇలాంటి కోరిక కలగదు చెప్పండి?'' అందామె గోముగా అతని భుజమ్మీద చుబుకాన్నానించి.

''కానీ ఇప్పుడ...''

''ఏం ఇప్పుడేమయిందనీ? ఇక్కడ మీరూ నేనూ తప్ప ఇంకెవ్వరూ లేరుగా ? ఎంతండీ మహా అయితే రెండు మూడు గంటలు. ప్లీజ్'' అన్నదామె.

''కానీ రంగులూ కాన్వాసూ...'' అంటూ అడ్డుచెప్పబోయాడు.

''అన్నీ సిద్ధం చేశాను'' అన్నదామె గదిలో మూలకి తీసుకెళ్లి అక్కడ వేలాడుతున్న కర్టెన్‌ని తొలగించి చూపిస్తూ. తెల్లని కాన్వాసు పక్కనే రంగులు... బ్రష్‌లూ! అన్నీ నీట్‌గా అమర్చి వెంటనే పెయింటింగ్ వెయ్యాలన్న టెంప్టేషన్ కలిగించేట్టుగా వున్నాయి.

అతడు అచ్చెరువొందాడు ఆ అమరికకి.

ఒక్క నిమిషం తర్వాత వెనుదిరిగి చూసిన అతడు వెనుక కనబడిన దృశ్యాన్ని చూస్తూ అలాగే వుండిపోయాడు!

వెనుక నిలబడి వున్న స్ఫూర్తి వంటిమీద అప్పుడు చీరలేదు..

నగ్నంగా నిలబడి వున్నదామె!

పలుచని గులాబీ రంగు వస్త్రం ఆమె వక్షస్థలాన్ని కప్పుడూ భుజాలమీదుగా గాలికెగురుతోంది.

ఒక చిత్రకారుడికి అంతకంటే అద్భుతమైన దృశ్యం ఇంకొకటుండదు.

అతడు అనిన విషయాలూ మరిచిపోయి బ్రష్ చేతిలోకి తీసుకున్నాడు.

## పేరంటం

ఓ ఇంటికి కుంకుమ భరిణలో వెళ్లి ఆ ఇంటామెకు బొట్టు పెట్టింది శారద. అందుకు కారణం తెలుసుకుందామని అడిగింది ఆ ఇంటామె.

''ఏం. ఏమైనా పేరంటమా?''

''అలాంటిదే...''

''అంటే...?''

''మేం టివి, ఫ్రిజ్, కూలర్ తెచ్చాం... చూద్దురుగాని రండి'' చెప్పింది శారద.

— బి.వి.యస్. బాబు(తెనాలి)



ఆ బొమ్మ వేస్తే అది అద్భుతమైన చిత్రం అవుతుంది... ఆ బొమ్మ పూర్తిచేయాలి తను. ప్రస్తుతం అదొక్కటే ఆలోచన అతడికి.

ఆర్టిస్టుకి ఇన్‌స్పిరేషన్ ఎంత బలంగా లభిస్తే చిత్రం అంత తొందరగా పూర్తవుతుంది.

రఫ్ స్కెచ్ చకచకా తయారుచేశాడు.

తీరా రంగులు దిద్దుతుంటే అప్పుడొచ్చిందతనికి అసలు సమస్య.

ఆమెది అద్భుతమైన సౌందర్యం! బ్రహ్మదేవుడు ఆమె శరీరాన్ని ఏ రంగులద్ది తీర్చిదిద్దాడోకానీ ఆ రంగులని యధాతథంగా కాన్వాసుమీదకి ఎక్కించాలంటే గగనమౌతోందతనికి.

పలుచని వస్త్రం చాటునుంచి కనబడుతున్న ఆమె కుచాగ్రాలు మొదట తేనెరంగులో కనబడ్డాయతనికి.

ఆ రంగు చేతిలోకి తీసుకుంటే ఈసారి బంగారు రంగులో కనబడసాగాయి. తీరా బంగారు రంగు వేద్దామని తీసుకుంటే ఎండిన ద్రాక్షపళ్లలా లేత వలుపురంగులో కనబడసాగాయి!

ఆ శరీరం వొంపుల్లో పడి పరావర్తనం చెందుతున కాంతి ఆ లోయల్లో రకరకాల రంగుల్లో విశ్లేషణమవుతోంది.

ఎంతకీ అతనికి తృప్తి లభించడంలేదు.

ఆర్టిస్టుకి తృప్తి కలగకపోతే చిత్రం పూర్తికావడం కష్టం. ఆమె అలాగే నిశ్చలంగా నిలబడి వుంది.

రంగుల మిశ్రమాలు తయారుచేసి చేసి అతను అలసిపోయాడు.

చివరికెప్పటికో ఏ అర్ధరాత్రో సాధించేడు. ఆనందంగా ఆ రంగుని చిత్రానికద్ది సంతృప్తిగా చూసుకున్నాడు.

అప్పటికే అతడి కళ్లు మండిపోతున్నాయి.

అలాగే అలసటగా నేలమీదకి వాలిపోయి చిత్రం ముందే పడుకుని నిద్రపోయాడు.

▶ ◆ ◀

తన పెదవుల నెవరో గాఢంగా చుంబిస్తుంటే మెలకువొచ్చింది శేఖర్‌కి... స్ఫూర్తి ముఖం! ఆమె పెదవులతో కలసిన తన పెదవులు... అద్భుతమైన అనుభవం.

అతడు కళ్లు తెరవగానే దూరం జరిగి చెప్పిందామె.

"సుప్రభాతం" అని.

కిటికీలోంచి ఒక సూర్యకిరణం వచ్చి అతడి కళ్లలో పడింది. మంద్రంగా స్టీరియోలోంచి వందేమాతరం వినిపిస్తోంది.

తెల్లవారిపోయిందని అర్థమైందతనికి.

అర్థమవడంతోనే గొప్ప నిరాశ ఆవరించేసిందతన్ని. ఆరోజే తను వెళ్లవలసిన రోజు!

"ఇంత పొద్దెక్కినా ఏమిటి మొద్దునిద్ర? లేవండి మహాశయా" అందామె అతడు కప్పుకున్న దుప్పటిని లాగేస్తూ.

యుద్ధం విషయం ఆమెకెలా చెప్పాలా అని ఆలోచనతోనే స్నానం ముగించాడు.

కానీ జరుగుతున్న ఏర్పాట్లను చూస్తుంటే తనికి మతిపోతోంది!

తను చెప్పకుండానే తన ప్రయాణానికి అన్ని ఏర్పాట్లు చేసేస్తోంది స్ఫూర్తి. తన లగేజ్ అంతా నీట్‌గా సర్ది ప్యాక్ చేసింది.

తనని దింపడానికి కారు డ్రైవర్‌కి చెప్పి రెడీగా వుండమన్నది.

"స్ఫూర్తీ... ఈ ఏర్పాట్లన్నీ ఎవరు చెప్పారు చెయ్యమని?" అతడు అయోమయంగా అడుగుతుంటే.

"అవన్నీ తర్వాత! ముందు టిఫిన్ చెయ్యండి... టైమవుతోంది" అందామె వడ్డిస్తూ.

నిశ్శబ్దంగా అన్ని ఏర్పాట్లూ జరిగిపోతుంటే అతడు మాత్రం మౌన ప్రేక్షకుడిలా వుండిపోయాడు.

వెళ్ళవలసిన టైమ్ దగ్గరికొచ్చింది.

స్ఫూర్తి ఎక్కడా కనబడలేదు. ఆమెని వెతుక్కుంటూ ఒక్కో గదీ దాటుతూ వెళ్ళాడు. చివరికి బెడ్‌రూంలో కనబడిందామె.

రాత్రి తను గీసిన చిత్రాన్ని తదేకంగా చూస్తూ!

"స్ఫూర్తీ..." దగ్గరగా వెళ్ళి ఆమె భుజంమీద చెయ్యేసి అన్నాడు.

ఆమె వెనుదిరిగింది.

"స్ఫూర్తీ... నేను యుద్ధానికి వెళ్ళాలని నీకు తెలుసా?"

స్ఫూర్తి నవ్వింది.

"మీరూ నాన్నగారూ చెప్పనంతమాత్రాన నాకు తెలియదనుకున్నారా?"

"అంటే నీకు ఈ విషయం..." అంటూ అర్థోక్తిలో ఆగిపోయాడు.

"ముందరే తెలుసు..." చిరునవ్వు నవ్వి చెప్పిందామె.


ఆ సమాధానం... మంచు కొండలమీద నుంచి వీచిన బలమైన శీతల పవనంలా అతన్ని తాకి ఒణికించిందొక్క క్షణం.

"అన్నీ తెలిసీ నువ్వు..." ఆశ్చర్యంగా అన్నాడతను.

"అవును శేఖర్! అన్నీ తెలిసే నేను నిన్ను పందేల పేరుతో మూడు రాత్రులూ దూరంగా వుంచాను. అయినా ఆపలేం

## సజీవ సమాధి

బొంబాయిలో సత్యమూర్తి అనే 106 సంవత్సరాల వ్యక్తి 2.66 మీటర్ల లోతుగల భూగర్భ సమాధిలోనికి వెళ్ళి (15–4–1991)న 7రోజులు నీరు, ఆహారం లేకుండా భూగర్భంలో చీకటిలో గడిపి బయటకు వచ్చాడు. కందకాన్ని ఇటుకలు, ఇసుకతో మూసివేశారు. తనకు కావలసిన ప్రాణవాయువు గోతిలో లభ్యంకావడం వల్ల సత్యమూర్తి 7రోజులు గోతిలో ఉండగలిగాడట.



— పచ్చిగోళ్ళ సుధ

నిజమైన పందేలు కాదు. అసలు పందెం ముందుంది. యుద్ధంలో దేశాన్ని గెలిపించి విజయుడవై తిరిగి రావాలి నువ్వు. అప్పుడు నీకు కానుకగా సమర్పించుకోవడానికి నా దగ్గరేముందనీ... అందుకే..''

''స్ఫూర్తీ...'' అన్నాడు శేఖర్ ఆశ్చర్యంగా.

''అవును శేఖర్!నాకు కాబోయే భర్తని నేను సామాన్యుడిగా ఊహించుకోలేదు. కన్నతల్లిలాంటి దేశం రుణం తీర్చుకోగలిగే 'మగాడి'గా ఊహించుకున్నాను.''

శేఖర్ అసహనంగా చూశాడామెవంక.

''ఒకవేళ యుద్ధంలో మన దేశం ఓడిపోతే?'' అడిగాడు కోపంగా.

''అదేనండీ... ఆ పిరికితనమే నాకు నచ్చనిది. మన దేశం విజయం మీద మీకే అంత అపనమ్మకం అయితే ఇంక మీరు దేశాన్నేం గెలిపించగలరు? ఆ పిరికితనంతోనే మీరు యుద్ధం విషయం నా దగ్గర దాచి 'మిగిలిన మూడురోజులూ' హాయిగా ఎంజాయ్ చేద్దామని ఆలోచించారు. అదే నాకు నచ్చలేదు.

వస్తున్నది ప్రళయం కాదు శేఖర్... యుద్ధం!

అది మన శక్తియుక్తులకొక పరీక్ష!

ప్రయత్నించకుండానే ఓటమిని అంగీకరించెయ్యడం పిరికితనం అనిపించుకుంటుంది. అలాంటి పిరికి వ్యక్తికి కాదు భార్యగా నన్ను నేను అంకితం చేసుకోవాలనుకున్నది'' ఆవేశంగా అన్నదామె.

ఆ మాటలకి అతని అహం దెబ్బతింది.

''ఒకవేళ యుద్ధంలో యుద్ధంలో దేశాన్ని గెలిపించి నేను ఓడిపోతే?'' అన్నాడు.

ఆ ప్రశ్నకి... శరాఘాతం తగిలినట్లు చూసిందామె. ఒక్క క్షణం తరువాత నెమ్మదిగా చెప్పింది ఒక్కో మాటా...

''నేనెవరిననుకుంటున్నావు శేఖర్! కల్నల్ సుదర్శనరావుగారి కూతుర్ని. మా ఇంట్లో ఉదయం లేవగానే వినబడేది సుప్రభాతంకాదు. వందేమాతం! అటువంటి వాతావరణంలో పెరిగాను నేను.

ఒకవేళ నువ్వు చెప్పినదే జరిగితే... దేశంకోసం చివరిక్షణంవరకూ పోరాడి దేశరక్షణకోసం ప్రాణాలనే అర్పించిన వ్యక్తి నా భర్త అన్న సంతృప్తితో జీవితాంతం కన్యగా ఇలాగే వుండిపోతాను.

ఆమె మాటలకి అతడు విస్మయం చెందుతూ చూశాడు.

ఏ నేలమీదైతే తల్లులు పసిపిల్లలకి దేశభక్తిని ఉగ్గుపాలతో రంగరించి పడతారో...

ఏ దేశంలో ప్రతి స్త్రీ తన సోదరుడు వీరజవానై వుండాలని కలలుకంటుందో...

ఏ గడ్డమీద పడతి కంటతడిపెట్టకుండా భర్త నుదుట వీరతిలకం దిద్దుతుందో...

ఆ దేశం... నా దేశం.

కల్నల్ సుదర్శనరావుగారు తన ప్రసంగంలో తరచూ ఉచ్చరించే మాటలు చెవుల్లో గింగురుమంటుంటే... కళ్లముందే హిమాలయాల ఎత్తుకి ఎదిగిన భార్యని చూస్తూ అలాగే వుండిపోయాడు.

ఆమెని అందుకోవాలంటే... తనింకా చాలా ఎదగాలి.

''చాలు స్ఫూర్తీ... ఈ దేశాన్ని గెలిపించడానికి నువ్వు ఇచ్చిన స్ఫూర్తి చాలు...''

వెనుదిరుగుతూ అనుకున్నాడతను.

▶ ◆ ◀

"కంగ్రాచ్యులేషన్స్ బ్రదర్... యుద్ధం ముందు మూడురోజులూ హేపీగా ఎంజాయ్ చేసేసి వచ్చావు... జీవితం మొత్తానికి సరిపడా ఆనందించి వుంటావ్... ఇక తిరిగి వెళ్లకపోయినా బాధలేదు..."

ఉదయం ప్రాక్టీస్ చేస్తుంటే కామెంట్ చేశారు ఫ్రెండ్స్. యుద్ధ వాతావరణం తాలూకు సీరియస్‌నెస్‌నుంచి టెన్షన్‌నుంచి రిలీఫ్‌కోసం లైఫ్‌ని ఈజీగా తీసుకుంటూ అలాంటి కామెంట్స్ చేసుకుంటారు వాళ్లు.

దీక్షగా షూటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న అతనికి మాత్రం వాళ్ల మాటలు వినబడలేదు.

అతని కళ్లు తీక్షణంగా వున్నాయి. పెదవులు పట్టుదలతో బిగుసుకున్నాయి.

కళ్లముందు లక్ష్యం కనబడుతుంటే... చెవుల్లో ఒకే గీతం రింగుమంటూ తిరుగుతోంది.

సుజలాం... సుఫలాం...
మలయజ శీతలాం....
సస్యశ్యామలాం.. మాతరం
వందే మాతరం... వందే మాతరం...

▶ ◆ ◀

